క్లుప్తంగా

సాయిబాబా ఆలయానికి ఎమ్మెల్యే విరాళం



విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలఅర్బన్: పాతమంచిర్యాల సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే దివాకర్‌రావు రూ.5,00,116 విరాళం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంటరాజయ్య, ఆలయ సభ్యుడు తిరుపతి, శంకరయ్య, అర్చకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.1లక్ష విరాళం

దండేపల్లి: మండలంలోని కొర్విచెల్మ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు రూ.1లక్ష విరాళాన్ని బుధవారం సంఘ నాయకులకు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేణు, వెంకటేష్, శ్రీను, రవి, తిరుపతి, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

10వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించండి

దండేపల్లి: ఏప్రిల్, మే నెలలో జరిగే ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు సంబంధించిన పరీక్ష ఫీజును తాత్కాల్ స్కీంలో భాగంగా ఈ నెల 10వరకు చెల్లించవచ్చని దండేపల్లి ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ వరలక్ష్మి, సహాయ కో ఆర్డినేటర్ రాజేశ్వర్‌రావు తెలిపారు. మరిన్ని వివరాలకు దండేపల్లి ఓపెన్‌స్కూల్ అధ్యయన కేంద్రంలో సంప్రదించవచ్చన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

వేమనపల్లి: మండలంలోని నీల్వాయి, మామడ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేణు మాదవ్, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చిన్నయ్య పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో జెల్ల బాపు, మల్లయ్య, రాజబాపు, పలువురు కార్యకర్తలు ఉన్నారు.

జాతీయ రహదారి భద్రతపై సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రాజు

భీమారం: మంచిర్యాల–చెన్నూరు జాతీయరహదారిలోని భీమారం మండల కేంద్రంలో రోడ్డుకు ఇరుపక్కలా గల ఆక్రమణలను తొలగించనున్నట్లు శ్రీరాంపూర్ సీఐ రాజు తెలిపారు. 'జాతీయ రహదారి భద్రతా' అనే అంశంపై స్థానిక వ్యాపారులు, ఆటోడ్రైవర్లతో బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మండల కేంద్రం అభివృద్ధిలో భాగంగా నాలుగు వరసల రహదారిగా ప్రభుత్వం నిర్మిస్తుండగా, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు చేసిన రెయిలింగ్‌ని ఇష్టానుసారంగా తొలగించారని అన్నారు. దీనివల్ల ప్రమాదాలు జరుగుతాయని, అదేవిధంగా సర్వీస్ రోడ్డుకి అడ్డుగా ఆక్రమణలను తొలగించి రెయిలింగ్‌లను మూసి వేయనున్నట్లు సీఐ తెలిపారు. ఆటోస్టాండ్‌ను బస్టాండ్ నుంచి మరోచోటకు తరలించనున్నట్లు పేర్కొన్నారు. నేషనల్ హైవేస్ డీఈఈ అన్నయ్య మాట్లాడుతూ.. స్థానికంగా రెండు బస్‌షెల్టర్లు నిర్మించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ స్థానికులు కొందరు అడ్డుకుంటున్నారని ప్రభుత్వ నిబంధనల మేరకు వాటిని నిర్మించనున్నట్లు స్పష్టం చేశారు. మధుకాన్ సంస్థ ఏజీఎం రవీందర్ మాట్లాడుతూ.. ఈ రోడ్డు గుండా 80కిలోమీటర్ల స్పీడ్ పరిమితి ఉందని, ఈ నేపథ్యంలో స్థానికులు ప్రమాదాలు జరగకుండా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు రాజ్‌కుమార్, నాయకులు, వ్యాపారస్తులు, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

చెరువు భూముల ఆక్రమణపై అఖిలపక్ష సమావేశం

జన్నారం: మండలంలో చెరువు భూములు కబ్జాకు గురవుతున్న నేపథ్యంలో అధికారులపై ఒత్తిడి పెంచి కబ్జా కోరల నుంచి భూములను కాపాడుకోవడం కోసం బుధవారం జన్నారం మండలకేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ, వీబీఏ పార్టీల నాయకులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో అఖిలపక్షం తరుపున కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్‌గా జెల్ల భీమయ్య, కో కన్వీనర్లుగా సుతారి వినయ్, దాసరి తిరుపతి, ముత్యం రాజన్న, దాముక కమలాకర్, గవ్వల శ్రీకాంత్, కండ్లె శ్రావణ్, బద్రినాయక్, మామిడి విజయ్, ఇందయ్య, భరత్‌కుమార్, భాస్కర్‌గౌడ్, గట్టు మహేశ్, కల్లెడ నర్సయ్య, మున్వర్‌అలీఖాన్, గోపాల్, దేవయ్య, దుబ్బరాజం, రాజునాయక్, వాసాల నరేశ్‌లను, కమిటీ సలహాదారులుగా ఖలీందర్ అలీఖాన్, ప్రభుదాస్‌లను నియమించారు. చెరువు భూముల ఆక్రమణపై త్వరలో నిర్ణయం తీసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు కమిటీ పేర్కొంది.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య, ఆయన సతీమణి జయతార



బెల్లంపల్లి: మహిళా పోలీసు ఉద్యోగులతో ఏసీపీ సదయ్య



మందమర్రిరూరల్: జెడ్పీ చైర్‌పర్సన్‌కు కేక్ తినిపిస్తున్న రవీందర్



భీమారం: ఐకేపీ కార్యాలయంలో...

ఘనంగా మహిళా దినోత్సవం



మంచిర్యాలఅర్బన్: మాట్లాడుతున్న నీలాదేవి



వేంపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో..



భీమిని: వీగాంలో ఐకేపీ సిబ్బంది ఆధ్వర్యంలో...



పాతమంచిర్యాల: సన్మానిస్తున్న వెలుగు ఫౌండేషన్



మంచిర్యాలఅర్బన్: బాలికల ఉన్నత పాఠశాలలో...

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల గొప్పతనాన్ని పలువురు వివరించారు. జిల్లా కేంద్రంలో డీటీఎఫ్ జిల్లా బాధ్యురాలు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మహిళా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. మహిళా దినోత్సవ గొప్పదనం తెలుసుకుని పోరాట పటిమను అందిపుచ్చుకోవాలన్నారు. ఎందరో త్యాగమూర్తుల ఫలితమే 8గంటల పనిదినాలు, సమానపనికి సమానవేతనం, ప్రసూతి సెలవులు, ఆడవారికి స్వేచ్ఛా సమానత్వమని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన రాంలాల్‌గిల్డా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీత వేస్తుందని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ముందుకు సాగాలని పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఫాతిమా జూలియెట్, వైస్ ప్రిన్సిపాల్ సుజాత, డాక్టర్ అలివేణి ఆధ్వర్యంలో మాతా శిశు ఆరోగ్య కేంద్రంలోని గర్భిణులకు ప్రసవానికి ముందు, తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. జిల్లా కేంద్రంలోని 5వ వార్డులో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించగా విజేతలకు ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు బహుమతులు అందించారు. మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో మహిళా నేతలతో కేక్ కట్ చేయించి మహిళా ప్రజాప్రతినిధులను, నాయకురాళ్లకు జ్ఞాపికలు అందించి, శాలువాతో సన్మానం చేశారు. మంచిర్యాల బాలికల ఉన్నత పాఠశాలలో వివిధ వేషధారణ వచ్చి విద్యార్థులు, ఉపాధ్యాయినులు ఆకట్టుకున్నారు. బెల్లంపల్లి ఆర్డీవో శ్యామలాదేవిని, మహిళా ఉద్యోగులను టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో సన్మానించి, మెమెంటోలను అందించారు. చెన్నూర్ పట్టణ పోలీసుస్టేషన్‌లో పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఎస్సై శ్వేత, హోంగార్డు స్వప్నను సీఐ ప్రవీణ్‌కుమార్ సన్మానించారు. జైపూర్ పోలీసుస్టేషన్లో మహిళా ఉద్యోగులను ఏసీపీ నరేందర్, ఎస్సై రామకృష్ణ సత్కరించారు. మంచిర్యాల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుళ్లను సీఐ రాజు సన్మానించారు. మంచిర్యాల సీఐ రాజు మాట్లాడుతూ మహిళలు ఒక్క పోలీస్ ఉద్యోగాలే కాకుండా ఆర్మీ, అటవీ, ఎక్సైజ్ శాఖల్లో సైతం పురుషులతో సమానంగా విధులు నిర్వర్తించడం అభినందనీయమని కొనియారు. రామకృష్ణాపూర్‌లోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించగా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. లక్సెట్టిపేట మున్సిపల్ పరిధిలో మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య ఆధ్వర్యంలో మహిళా కౌన్సిలర్లకు సన్మానం చేశారు. నస్పూర్‌లో జాతీయ మహిళా సమాఖ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీసీసీ నర్సయ్య భవన్‌లో మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. శ్రీరాంపూర్ బస్టాండ్‌లోని మున్సిపల్ సానిటరీ కార్యాలయం వద్ద నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ పాల్గొని మెప్మా, ఆర్పీ, తదితర విభాగాల్లో పని చేసే ఉత్తమ మహిళలను సన్మానించారు. కార్యక్రమాల్లో జిల్లా కేంద్రంలో షీటీం ఎస్సై ఓబులమ్మ, జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, క్యాతనపల్లిలో మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, కమిషనర్ వెంకటనారాయణ, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ గంగాధర్, నస్పూర్‌లో సమాఖ్య జిల్లా కార్యదర్శి రేగుంట చంద్రకళ, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాలటౌన్: టీఎన్జీవోస్ భవన్‌లో...

బెల్లంపల్లి/మందమర్రిరూరల్: బెల్లంపల్లిలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మహిళ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఆయన సతీమణి జయతార ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆర్డీవో శ్యామలా దేవి, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, డెప్యూటీ డీఎంహెచ్‌వో విజయపూర్ణిమ, మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ శానిటేషన్ సిబ్బందిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మహిళా సిబ్బంది చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం 657పొదుపు సంఘాలకు రూ.3.3కోట్ల వడ్డీలేని రుణాల చెక్కులను అందజేశారు. బెల్లంపల్లి పోలీసు సబ్‌డివిజన్‌లో పని చేస్తున్న పలువురు మహిళా ఉద్యోగులను బెల్లంపల్లిరూరల్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఏసీపీ పంతాటి సదయ్య సన్మానం చేశారు. మందమర్రి పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి హాజరై కేక్ కట్ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్, జెడ్పీ సీఈవో నరేందర్ హాజరై మహిళా సిబ్బందికి శాలువాలు కప్పి సన్మానం చేశారు.



మంచిర్యాలక్రైం: మహిళా కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న సీఐ రాజు, ఎస్సైలు



జైపూర్: మహిళా హోంగార్డును సన్మానిస్తూ...



శ్రీరాంపూర్ ఎస్సై మానసను సన్మానిస్తున్న బీఎస్పీ నాయకులు



నస్పూర్: బహుమతులు అందజేస్తున్న చంద్రకళ



రామకృష్ణాపూర్: పోటీల్లో పాల్గొన్న మహిళలు



మంచిర్యాలటౌన్: కంటి వెలుగు సిబ్బందిని సన్మానిస్తున్న లయన్స్ సభ్యులు



కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధులు



చెన్నూర్: కేక్ తినిపించుకుంటున్న చైర్‌పర్సన్, మహిళా కౌన్సిలర్లు

కష్టపడి కాకుండా.. ఇష్టపడి చదవండి

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

కాసిపేట: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం వార్షికోత్సవం, సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించగా బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జీవితాన్ని మార్చే శక్తి చదువుకే ఉందని, బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని విద్యార్థులకు ఎమ్మెల్యే సూచించారు. కష్టంగా కాదు, ఇష్టంగా చదవాలని హితబోధ చేశారు. లక్ష్యం ఏర్పర్చుకుని ముందుకుసాగాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ చంద్రయ్య, సర్పంచ్ సంపత్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణారెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మి, రాచందర్, ప్రిన్సిపాల్ రవీందర్, మండల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నయ్య

ఫేర్‌వెల్.. హంగామా



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

దండేపల్లి: స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో బుధవారం ఫేర్‌వెల్ వేడుకలు నిర్వహించారు. పదోతరగతి విద్యార్థులకు, తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎస్వో మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీడ్కోలు పార్టీలో విద్యార్థుల సందడి

జైపూర్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆషన్న, కళాశాల ప్రిన్సిపల్ వీరస్వామి, అధ్యాపకులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశలో ఇంటర్మీడియెట్ చాలా కీలకమైందని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం

- డీఈవో వెంకటేశ్వర్లు

మంచిర్యాలఅర్బన్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ అందించిన స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందని డీఈవో వెంకటేశ్వర్లు అన్నారు. మంచిర్యాల డీఈవో కార్యాలయంలో బుధవారం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ సహకారంతో 208సెట్లు పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటరియల్, జాతీయ నాయకుల చిత్రపటాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటరియల్ విషయంపై కస్తూరి ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అందించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి సప్దర్ అలీఖాన్, కస్తూరి ఫౌండేషన్ సభ్యులు కస్తూరి పద్మ చరణ్, పర్వతి సుగుణాకర్, కస్తూరి సిద్దార్థ, సూరకని సత్యం, ట్రస్మా అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



డీఈవో వెంకటేశ్వర్లుకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు

40వ రోజుకు కాంగ్రెస్ యాత్ర

రామకృష్ణాపూర్: పట్టణంలో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ హాథ్ సే హాథ్ జోడో యాత్ర 40వ రోజుకు చేరింది. స్థానిక హనుమాన్‌నగర్, జవహర్‌నగర్‌లో బుధవారం ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కేంద్రంలో, రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేకపాలనకు ప్రజలు చరమగీతం పాడాలని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువాలని కోరారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు నూకల రమేష్, పల్లె రాజు, నోముల ఉపేందర్, ముజాహిద్, పుల్లూరి లక్ష్మణ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

క్రికెట్ పోటీలు

తాండూర్: మండలంలో శ్రీ గణేష్ మండలి కమిటీ, మిత్రబృందం ఆధ్వర్యంలో కన్నం మణి స్మారక క్రికెట్ పోటీలు నిర్వహించగా అచ్చులాపూర్ భూమేష్ టీం విన్నర్‌గా, రన్నర్‌గా బోయపల్లి సాయి టీమ్ నిలిచింది. విన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ.12వేలు నగదు, రన్నర్ జట్టుకు రూ.ఎనిమిది వేలు నగదు బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రణయ్‌కుమార్, జెడ్పీటీసీ బానయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు ఓటు హక్కు కల్పించాలి

శ్రీరాంపూర్: కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం(సీఐటీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని డెప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందించినట్లు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి బి.మధు తెలిపారు.

ముగిసిన ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్

కాసిపేట: మండలంలోని ముత్యంపల్లి మైదానంలో నిర్వహించిన మండల ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. మొదటిస్థానంలో సన్‌రైజర్స్, ద్వితీయ స్థానంలో స్మార్ట్ కూల్ జట్లు నిలువగా స్థానిక నాయకులు బహుమతులు అందజేశారు.

ఆర్థిక సాయం అందజేత

వేమనపల్లి: మండలంలోని నీల్వాయి గ్రామానికి చెందిన చొప్పదండి మల్లక్క కూతురు లక్ష్మి వివాహానికి జెడ్పీటీసీ ఆర్.స్వర్ణలత, ఎంపీటీసీ సంతోష్‌కుమార్, సర్పంచ్ గాలి మధు రూ.5 వేలు ఆర్థిక సాయం, 50కిలోల బియ్యం అందజేశారు.

సద్వినియోగం చేసుకోండి

జైపూర్: మండలంలోని కుందారం ప్రభుత్వ ఆస్పత్రిలో తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నూతనంగా ప్రవేశపెట్టిన ఆరోగ్యమహిళా కార్యక్రమాన్ని బుధవారం జెడ్పీటీసీ సునిత, స్థానిక సర్పంచ్ ఇజ్జగిరి సమ్మయ్య, స్థానిక వైద్యురాలు శావ్యతో కలిసి ప్రారంభించారు. మహిళలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా ఆరోగ్యమహిళా కార్యక్రమం తీసుకొచ్చినట్లు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

న్యాయవాది రవికుమార్‌కు సన్మానం

బెల్లంపల్లి: రోడ్డు నిర్మాణం పూర్తి కాకుండానే టోల్ ఫీజు వసూలు చేస్తున్న నిర్వాహకులపై జిల్లా న్యాయ సేవా సమితిలో పిటిషన్ దాఖలు చేసిన బెల్లంపల్లికి చెందిన న్యాయవాది చేను రవికుమార్‌ను సన్మానించారు. పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో న్యాయవాదిని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్, నాయకులు నాతరి స్వామి, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బండి ప్రభాకర్ శాలువా కప్పి సత్కరించారు.

అడ్వకేట్ యుగేందర్ సేవలు మరువలేనివి

మంచిర్యాలక్రైం: అడ్వకేట్ యుగేందర్ సేవలు మరువలేనివని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్‌రావ్ అన్నారు. రెండు రోజుల క్రితం అనారోగ్యంతో యుగేందర్ మృతి చెందడంతో ఆయన ఆత్మకు శాంతి చేకూరాని కోరుతూ బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, నివాళులర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు సత్తయ్య, సదానందం, లచ్చన్న, మల్లేష్, రాజేష్‌గౌడ్, భుజంగ్‌రావ్, గంగన్న, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.